జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.
ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 1-11-2025 పేజీలు : 12

# ప్రభుత్వానికి విద్యార్థుల ఉసురు తాకుతుంది

- ప్రతిపక్ష నాయకులపై సిట్ వేసే ప్రభుత్వం
- విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టకపోవడం బాధాకరం
- శ్రీ వర్షిత కుటుంబానికి అండగా ఉంటా- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హుజురాబాద్, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి :
ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో 110 మంది గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి ఆత్మహత్యలపై స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల ఉసురు తాకుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇటీవల వంగర గురుకుల బాలికల పాఠశాలలో పదవ తరగతి చదివే శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడగా ఆమె కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. శ్రీ వర్షిత చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ వర్షిత తల్లిదండ్రులను ఆమె ఓదార్చి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... రాష్ట్రంలో ప్రభుత్వ చేతకానితనం వల్ల గురుకులాల్లో చదివే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు...

మిగతా 10లో...



# సహకార రంగంలో కరీంనగర్ జిల్లా చరిత్ర సృష్టించింది..

**పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):
సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.

మిగతా 3లో...

# రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం విజయవంతం

- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ

5 లో..



# కొమ్మనబోయినమల్లేష్ యాదవ్ సేవలు చిరస్మరణీయం

-ఘనంగా మల్లేష్ యాదవ్ 6వ వర్ధంతి- బోయినిపల్లి



**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎనలేని సేవలందించినకొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ 6వ వర్ధంతినిబోయినిపల్లి మండల వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు ఎంతో సేవలు చేసిన మహోన్నత నాయకుడు కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ అని పలువురు మండల వాసులు గుర్తు చేసుకుంటున్నారు. మండలంలో ఎన్నో పదవులు స్వీకరించి మండలానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.1970 నుండి 1980 వరకు ఎన్ఎస్యుఐ,1980 నుండి 1990 యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, 1991 నుండి 1996 ఉమ్మడి కరీంనగర్ జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్, 1996 నుండి 2010 బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,2001 నుండి 2006 వరకు శభాష్ పల్లి సర్పంచ్ గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ 2005 నుండి 2010 వరకు, వేములవాడ వేములవాడ, చందుర్తి, బోయినిపల్లి, కోనారావుపేట, ఉమ్మడి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్,2010 నుండి 2016 అక్టోబర్ 10 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిసి,2016 నుండి 2019 అక్టోబర్ 31 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ పని చేశారని గుర్తు చేశారు. తదనంతరంనవంబర్ 1వ తేదీ రోజున 2019 సంవత్సరంలో కాలం చేశారని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి ఎంత గానో తీవ్ర విషాదాన్ని నిలిపిందని ప్రస్తుత మంత్రులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దిద్దుల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గుర్తు చేశారు. వారికి అత్యంత సన్నిహితంగా మెదిలిన వ్యక్తి మల్లేష్ యాదవ్ మండలంలో ఎన్నో కార్యక్రమాలు ముందు ఉండి నడిపించారని, ఎన్నో సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రులు, మంత్రుల పర్యటనలను నాటి కాలంలో విజయవంతంగా ముందుండి నిర్వహించారన్నారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మండలానికి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ తీసుకురావడంలో ఎంత గానో కృషి చేశారని, అప్పటి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసిన ప్రతి సందర్భంలో మండలానికి అధిక నిధులు కేటాయించాలని, అభివృద్ధికి సహకరించాలని ఎన్నోసార్లు విన్నవించి నిధులు తీసుకుని ఘనత ఆయనకే దక్కిందన్నారు. మండల అభివృద్ధి ధ్యేయంగా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేమని పలువురు మండల ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు నెమరు వేసుకున్నారు. నాటి కమ్యూనిస్టు తెలుగుదేశం పార్టీల ప్రభంజనంలో కూడా ఏ పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కంటికి రెప్పలా ఎప్పుడు కళ్ళ ముందు ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి ఎంతో గాను కృషి చేసిన ఆయనను పలువురు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా




**శంకరపట్నం అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ):** శంకరపట్నం మండలం గుడాటి పల్లి గ్రామంలో వరి ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఐకెపి కొనుగోలు బస్తాల లోడు చేసుకొని వెళుతుండగా అదుపుతప్పి కాలువ పక్కన పడింది.ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాలేదు వెంటనే రైతులు స్థానికుల సహాయంతో కింద పడిన వడ్ల బస్తాలను వేరే టాక్టర్ లో లోడ్ చేసి రైస్ మిల్లు కు తరలించారు.

# మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన



**చొప్పదండి, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై ఎస్సై నరేష్ రెడ్డి అవగాహన కల్పించారు. శుక్రవారం ఏక్తా దివస్ ను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ గుట్కా, అంబర్, కొకైన్, సారా తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. సైబర్ క్రైమ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కే .శ్రీధర్ మాట్లాడుతూ ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే. సబితా రాణి, ఏ. ఐలయ్య ,డి. మనోహర్ స్వామి, ఎల్. శ్రీనివాస్, లైబ్రేరియన్ అనిత ,జి. రాజేందర్ రెడ్డి, కే. రాజమౌళి ,ప్రవీణ్ రెడ్డి, హరిక, పద్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు** :విద్యార్థులు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడద్దని, బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు ,ఓటిపి వివరాలు ఎవరికీ చెప్పవద్దని ఎస్ఐ నరేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కస్తూరిబా విద్యాలయం లో నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధునిక భారతదేశాన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని కొనియాడారు. సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలు డిపిలుగా పెట్టుకోవద్దని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేయవద్దని ,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వై. భార్గవి, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్లపెల్లి ఎల్లమ్మ గుడికి భూమి పూజ

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం శుక్రవారంఉదయం భూమి పూజ గౌడ సంఘం ఆధ్వర్యంలోనిర్వహించారు. గౌడ సంఘం గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఆకుల రమేష్ గౌడ్, స్వామీ గౌడ్, రమేష్ గౌడ్, గౌడ కులస్తులు ,మహిళలు వివిధ కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి మై వేములవాడ ట్రస్ట్ చేయూత

-దహన సంస్కారాలకు 5 వేల ఆర్థిక సాయం



**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణం, అంబేద్కర్ నగ ర్ కు చెందిన నిజామాబాద్ దేవయ్య అనారోగ్యంతో నిన్నరాత్రి తుది శ్వాస విడిచాడు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం కావడంతో మృతుడి కుమారుడు శ్రీనివాస్ సాయం కోసం మై వేములవాడ చారిటబుల్ ట్రస్టును సంప్రదించారు. ట్రస్టు వెంటనే స్పందించి, వాట్సాప్ గ్రూపులలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరింది. దీంతో దాతలు అందించిన విరాళం5,000 ను నిజామాబాద్ శ్రీనివాసుకు ఆర్థిక సాయం అందజేశారు.ఎవరైనా దాతలు స్పందించి, ఇంకా మానవతా దృక్పథంతోతోచిన విరాళాలు అందిస్తే బాధిత కుటుంబానికి అందించడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. విరాళాలు అందించే దాతలు ట్రస్టు ఫోన్ పే/గూగుల్ పే నెం. 89855 88060కు గాని 92469 39388 నంబర్ కు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొద్యాల వేణు పాల్గొన్నారు.

# నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు



**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 31:** నూతన దంపతులు తథాగత్ భగవాన్ బుద్ధుడు చూపిన పంచశీల అష్టంగ మార్గాన్ని అనుచరిస్తూ అనుసరిస్తూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన స్థానిక సాక్షి రిపోర్టర్ మామిడి కుమారస్వామి -కరుణ దంపతుల కుమార్తె అక్షిత వివాహ వేడుకలు వారు తమ సమత సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి భగవాన్ బుద్ధుని చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో, పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు దూట రాజు, దుర్గం వెంకట నరసయ్య, దుర్గం లింగయ్య చందనగిరి శివప్రసాద్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, గన్న సాయి కృష్ణ, కుడుకా శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగంలో కరీంనగర్ జిల్లా చరిత్ర సృష్టించింది

### పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31( ప్రజాజ్యోతి):** సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు.ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా ఖాతా దారుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం



నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో చర్ల పద్మ,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్,ఎండి చంద్,షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి,హసీనా,అస్థాపురంరమేష్,శిల్పతదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సామాగ్రి విక్రయిస్తే తగిన చర్యలు

### -రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి

**గోదావరిఖని , అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :** నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరిపితే తగిన చర్యలు తీసుకుంటామని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీకమిషనర్నాయినివెంకట స్వామి హెచ్చరించారు.కళ్యాణ్ నగర్ టోకు వ్యాపారులతో రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలోశుక్రవారంఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల జరుగుతున్న అనర్థాలను వారికి వివరించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.కార్పొరేషన్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి భారీ ఎత్తున జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు.ఇతర ప్రాంతాల నుండి నగరానికి రవాణా అవుతున్న నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రి పై సమాచారం అందించి సహకరించాలని కోరారు.కాగా తమకు 3రోజులు గడువు ఇవ్వాలని టోకు వ్యాపారులు కోరుతూ నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరపబోమని స్వచ్ఛందంగా హామీ పత్రం రాసి ఇచ్చారు.ప్లాస్టిక్ కారణంగా జరుగుతున్న హానిని వివరించారు.ప్రత్యామ్నాయంగా భూమిలో త్వరగా కలిసిపోగలిగిన వస్త్రం,జనపనార,కాగితం వంటి వస్తువులతో తయారు చేసిన వస్తువులు వాడేలా స్వశక్తి మహిళలకు



అవగాహన కల్పించాలని మెప్మా సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,మెప్మా టి ఎం సి మౌనిక,సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం,సంపత్,సీనియర్ అసిస్టెంట్ లు కల్ రామ్,శ్రీ పాల్ పాల్గొన్నారు.కాగా తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం పై 53 వ డివిజన్ కళ్యాణ్ నగర్ లో రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎకో వారియర్స్ ప్రతినిధులుకరుణాకర్,మహేందర్,సానిటరీజవాన్లు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కుల సంఘం నూతన సభ్యత్వాల స్వీకరణ



**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం నూతన సభ్యత్వాలను అధ్యక్షులు కోయినేని బాలయ్య, కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం స్వీకరించారు.ఈ సందర్భంగా తోట ఆంజనేయులు- కల్పన 25,000 రూపాయలతో శాశ్వత సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించిన తోట ఆంజనేయులు- కల్పనకు పట్టణ మున్నూరు కాపు కుల సంఘం శుభాకాంక్షలు తెలిపారు. సభ్యత్వాల ద్వారా వచ్చిన నగదును మున్నూరు కాపు కళ్యాణ మండపం నిర్మాణంకు ఉపయోగిస్తామని తెలిపారు. వేములవాడ పట్టణ మున్నూరు కాపులలో ర్ నూతనముగా సభ్యత్వాలు తీసుకునేవారు కళ్యాణ మండపం నిర్మాణంకు విరాళాలు ఇవ్వాలనుకుంటే వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘంను సంప్రదించాలని పేర్కొన్నారు.

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సంస్థ సేవాభావం

### -సకాలంలో భోజన పంపిణీ

**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):**వేములవాడ పట్టణంలో



అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థసేవా భావం చాటుకుంది. అంబేద్కర్ నగర్ లో మరణించిన నిజామాబాద్ దేవయ్య అంత్యక్రియల అనంతరం, వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపిణీ చేయాలని సంబంధిత వ్యక్తులు ట్రస్ట్ నిర్వాహకురాలుతోట లహరిని సంప్రదించారు. స్పందించిన తోట లహరి, వెంటనే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపిణీ చేసింది. ఈ సందర్భంగా తోట లహరి మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తు ఎవరైనా మరణిస్తే వారికి సంబంధిత వెక్తులు గానీ, స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459 ను సంప్రదిస్తే, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతుందని పేర్కొంది.

# హెూరాహెూరిగాజిట్రాక్టర్ల సంఘం ఎన్నికలు

### - అధ్యక్షుడిగా సరిపల్లి కార్తీక్ ఘన విజయం

### -71 ఓట్ల భారీ మెజార్టీతో ముందంజ

### - ఆదరించిన సంఘ సభ్యులకు కార్తీక్ కృతజ్ఞతలు

**వేములవాడ అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి),:**వేములవాడ పట్టణంలోని



ట్రాక్టర్ల సంఘం కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం హెూరా హెూరిగా జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 218 ఉండగా 203 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో అనుముల బాలయ్యకి 66 ఓట్లు రాగా, సరిపెల్లి కార్తీక్ కి 137 ఓట్లు వచ్చాయి. దీంతో సరిపల్లి కార్తీక్ 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందాడు. ఈ సందర్భంగా సరిపెల్లి కార్తీక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందించిన ప్రతి ఒక్క సభ్యుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. రాబోయే రోజుల్లో ట్రాక్టర్ యూనియన్ ని మరింత బలోపేతం చేసి, యూనియన్ సమస్యలపై పోరాడుతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఇందిరా గాంధీ వర్ధంతి

**గోదావరిఖని , అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :**రామగుండం పారిశ్రామిక



ప్రాంతంలో మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 41 వర్ధంతి ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపం లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ నాయకులు గట్ల రమేష్,యాకుబ్ మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో గొప్ప పనులకు శ్రీకారం చుట్టారని,దేశంలో నిరుపేదలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేశారని,దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమై ఐరన్ లేడీ ఆఫ్ ఇండియాగా కీర్తింపబడ్డారని,ఆమె ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి,దీటి బాలరాజు,ఎండీ.ముస్తఫా,తిప్పారపు శ్రీనివాస్,బొమ్మక రాజేష్,చుక్కల శ్రీనివాస్,దొంత శ్రీనివాస్,కొమ్ము వేణు,కళ్యాణి సింహాచలం,ధూళికట్ల సతీష్, సన్నీ భాయ్,శ్రీనివాస్ రెడ్డి,కళ్యాణ్,గుర్రంగోపి,అల్లి శంకర్,చెరుకు శంకర్,హాఫీజ్,కుమార్,అడప కృష్ణ,వెంకటేష్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించాలి

**-కాంగ్రెస్ నేతలు సాగరం వెంకటస్వామి, కనికరపు రాకేష్**



**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నగరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బంజారా నగర్ లో వేములవాడ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు స్థానికుడు నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటామని తెలిపారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి ఒక్క నిరుపేదకుడికి అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగా 200 యూనిట్లకే ఉచితంగా కరెంటును అందించడం జరుగుతుందని గుర్తుచేశారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పది లక్షలకు పెంచుకోవడం జరిగిందని, ఎవరికి ఆపద వచ్చినా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎక్కడ ఏ రాష్ట్రంలో ఇవ్వని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వడం జరుగుతుందని చాటిచెప్పారు. ధనికులకు సమానంగా పేదవాడు సైతం సన్నబియ్యాన్ని తినాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనతో ధనిక, పేద తేడా లేకుండా సన్నబియ్యం అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారం నుండి ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి తెచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం రాగానే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడం జరిగిందని, ప్రతి ఒక్కరి పేరు రేషన్ కార్డుల్లో చేర్పుకునే అవకాశం సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరి కూడా డబుల్ బెడ్ రూమ్ అందించలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, న్యాయం చేస్తారని నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టని కట్టడం జరిగిందని, కాంగ్రెస్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతుందని భరోసా కల్పించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, బిసి సెల్ నియోజకవర్గం ఇంచార్జ్ అంబటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ నాయకులు అక్రమ్ తదితరులు ఉన్నారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31( ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,పులి ఆంజనేయులు గౌడ్,చర్లపద్మ,ఎండిచాంద్,బొబ్బిలి విక్టర్,దండి రవీందర్,అహ్మద్ అలీ,అష్రాఫ్,వంగలవిద్యాసాగర్,చింతలకిషన్,రాజిరెడ్డి,షబానావ ాహమ్మద్,జ్యోతిరెడ్డి,బషీర్,భారీ,హసీనా,శిల్పతదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఎస్సై కి సన్మానం



**కరీంనగర్ క్రైమ్ ,అక్టోబర్ 31,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏఎస్సైగా సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి శుక్రవారం టాస్ఫోర్స్ విభాగం నుండి పదవీ విరమణ పొందిన ఏఎస్సై టి . శంకర్ సింగ్ ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు.పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందిన ఏఎస్సై శంకర్ సింగ్ కి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి



**కరీంనగర్ టౌన్,అక్టోబర్31( ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు.ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, డి సి సి,ఎస్ టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్ తదితరులు హాజరై ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నగరంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి సుధా చైర్మన్ నరేందర్ రెడ్డి పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చర్ల పద్మ,అహ్మద్ అలీ,వెన్నం రజిత రెడ్డి,ముస్తాక్ అహ్మద్, పొన్నం మధు, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, బొబ్బిలి విక్టర్, హస్త పురం రమేష్, పంజాల స్వామి గౌడ్, వరాల సుధాకర్ నాయక్, ఆవారు లత, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజ్ కుమార్, చింతల కిషన్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాచర్ల పద్మ, అనంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్**

**-కాంగ్రెస్ నేత పొన్నం లక్ష్మణ్ గౌడ్**



**తంగళ్ళపల్లి అక్టోబర్ 31:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలంలోని కస్బే కట్కూర్ గ్రామంలో నీ చింతలపల్లె లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకుడు పొన్నం లక్ష్మణ్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలతోతడిసినధాన్యాన్నిపరిశీలించామన్నారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రెండు రోజుల్లో కొనుగోలు సెంటర్ నుండి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు మిల్లర్లతో చర్చించినట్లు తెలిపారు. రైతుల కష్టాన్ని గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లింగాల భూపతి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, సుద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ):** సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం ప్రతిజ్ఞ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ అధికారులు, సిబ్బంది.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు,ఆర్.ఐ లు రమేష్, మధుకర్ , యాదగిరి,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన కార్యాలయాలు ప్రారంభం




కరీంనగర్ క్రైమ్ ,అక్టోబర్ 31,ప్రజాజ్యోతి: కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలో నూతనంగా తీర్చిదిద్దిన ఏసీపీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కార్యాలయం,ఏసీపీ రైటర్ కార్యాలయాలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శుక్రవారం ప్రారంభించారు.ఇంతకుముందు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఏసీపీ కార్యాలయాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ఏసీపీ రైటర్ కార్యాలయాల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, వాటిని ఆధునీకరించారు,ఈ సందర్భంగా సీపీ పూజా కార్యక్రమాలు నిర్వహించి, లాంఛనంగా నూతన కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్,యాదగిరిస్వామి,వేణుగోపాల్, శ్రీనివాస్ జి లతో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం విజయవంతం

### -సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ






రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ) : రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు రన్ ఫర్ యూనిటీలో ఉత్సాహంగా విద్యార్థులు,యువత,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని ఎస్పీ గారు పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైననివాళిఅర్పించినట్లవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో అదనపుఎస్పీచంద్రయ్య,బెటాలియన్ కమాండెంట్ సురేష్,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,అసిస్టెంట్ కమాండెంట్ లు రాందాస్ , ఎస్. సురేష్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు,కిరణ్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది, విద్యార్థులు, యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

# పారమితలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31( ప్రజాజ్యోతి): స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పారమిత ఉన్నత పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సర్దార్ వల్లభభాయ్ యొక్క గొప్పతనాన్ని, దేశానికి చేసిన సేవలను నాటక రూపంలో కళ్ళకు కట్టినవిధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసినసాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత దేశానికి చేసిన చిరస్మరణీయ మైన సేవలను గుర్తు చేసుకుంటూ మనందరం శాంతి, సమైఖ్యత, సోదర భావంతో ఎలాంటి అసూయ, వివక్ష, అసమానతలకు తావు ఇవ్వకుండా దేశ అభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల పాఠశాల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు మిత్రులకు శ్రేయోభిలాషులకు జాతీయ ఐక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.యం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ - సన్మాన కార్యక్రమం



ముస్తాబాద్ : అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి ): దుబ్బాక లో బస్సు డిపోలో మోహినికుంట వాస్తవ్యులు మెరుగు నాంపల్లి గౌడ్ పదవి విరమణ కార్యక్రమానికి హాజరై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు, మోహినికుంట గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ మోహినికుంట గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మోతె శ్రీనివాస్, హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## శాతవాహనలోజాతీయ ఐక్యతా దినోత్సవం

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని, శాతవాహన విశ్వవిద్యాలయంలోని వ్యాపార, వాణిజ్య కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 3 ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డా. కంచు తిరుపతి మాట్లాడుతూ జాతీయ సమగ్రతకు యువత నిలవాలని, దేశ భద్రత కొరకు నడుం కట్టాలని, నిబద్ధతతో నిలవడానికి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని జాతిని ఒక్క తాటిపై ఉంచడానికి ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాలంటీర్లతో ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హరికాంత్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా. ఎన్.వి. శ్రీరంగప్రసాద్, అధ్యాపకులు డా. టి. కృష్ణ కుమార్, డా. ఎం. మనోజ్ కుమార్, డా. బి. నరేష్, డా. బి. పరశురాములు, డా. విజయ్ ప్రకాష్, శ్రీమతి కె. సావిత్రి,వాలంటీర్లు పాల్గొన్నారు.




## ఐక్యతను చాటేందుకు రన్ ఫర్ యూనిటీ

### -5కె రన్ విజయ వంతం -పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్ క్రైమ్ ,అక్టోబర్ 31,ప్రజాజ్యోతి:ప్రజల్లో జాతీయత,ఐక్యత స్ఫూర్తి నింపేందుకే రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, 'రాష్ట్రీయ ఏక్తా దివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 5 కిలోమీటర్ల 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర ప్రభుత్వము ప్రధానం చేసే కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, రాష్ట్ర ప్రభుత్వం అందించే కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్, దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీపీ కొనియాడారు. "యూనిటీ ఇన్ డైవర్సిటీ" (భిన్నత్వంలో ఏకత్వం) మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు , వివిధ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించు టకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -31:** దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు డి.వేణు, జె అరుణశ్రీ లతో సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించు కుంటున్నామని తెలిపారు. దేశ ప్రజలలో మనమంతా భారతీయుల మనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడు అని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతామని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచటానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఐటి ప్రాంగణం నుంచి చౌరస్తా వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కిలో మీటర్ల యూనిటీ ఫర్ రన్ ర్యాలీ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

**-బిబిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్**



**తంగళ్ళపల్లి అక్టోబర్ 31:(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తంగళ్ళపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మాగంటి సునీతా గోపీనాథ్ ను జూబ్లీహిల్స్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక బి ఆర్ ఎస్ పార్టీ నే అన్నారు. 22 నెలలు గడుస్తున్న ఈ ప్రజా పాలనలో ఏం అభివృద్ధి జరగలేదన్నారు, ఇది కేవలం ఓటు కాదు భవిష్యత్తు కోసం తెలంగాణ సలుపుతున్న పోరు అన్నారు, తెలంగాణకు అభివృద్ధి దిశను చూపిన పథకాలను నిలిపివేసి ఉపాధి అవకాశాలకు గండి కొట్టి, విద్యార్థులు, యువత ఆశల్ని ఛిద్రం చేస్తున్న ఈ ప్రభుత్వం తెలంగాణను నాశనం చేసే దిశగా ఈ ప్రజా పాలన నడుస్తోందన్నారు. పదేండ్ల పాలనలోనే బీసీలకు సమూచిత ప్రాధాన్యం దక్కిందన్నారు, బీసీలతో పాటు మహిళలను రాజకీయ ,ఆర్థికంగా ఎంతగానో ప్రోత్సహించిన నాయకుడు కేసీఆర్ అన్నారు, బలహీనవర్గాల నాయకులు ఆలోచించలని, కాంగ్రెస్ చేసిన మోసాలను, కెసిఆర్ చేసిన మంచి పనులను గుర్తు చేసుకోని ఉప ఎన్నికల్లో తగిన తీర్పు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# మా ప్యానల్ దే భారీ విజయం చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నాం

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్, అక్టోబర్, 31 (ప్రజాజ్యోతి):** అన్ని వర్గాల ప్రజలు.. అన్ని సంఘాలు, ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి ఒక్క అర్బన్ బ్యాంకు మెంబర్ సహకారము.. మద్దతుతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంకును ఒక రోల్ మోడల్ గా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకున్నామని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కరీంనగర్ కాశ్మీర్ గడ్డలోని మహిళా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం రాజేందర్ రావు ప్రచారం నిర్వహించారు. వాకర్సు, మహిళలు, ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు, ముస్లిం మైనార్టీలు, పలు సంఘాల ప్రతినిధులను కలిసి తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అస్తవ్యస్తంగా మారిన అర్బన్ బ్యాంకును ఆధునీకరిస్తామని ప్రక్షాళన చేస్తామని ఒక ఛాన్స్ ఇచ్చి చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ కరీంనగర్లో మార్పు కోసం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నామని అర్బన్ బ్యాంకు మెంబర్స్ సహకారంతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధించబోతున్నామని పేర్కొన్నారు. తమ ప్యానల్ అభ్యర్థులను అందరూ ఆశీర్వదించాలని రాజేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిగిలి ఉన్న సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకై నిర్వహించవలసిన కౌన్సిలింగ్ ఆకస్మిక వర్షాల కారణంగా కలెక్టర్ గారి ఆదేశాలతో వాయిదా పడినదని ఈ కౌన్సిలింగ్ తిరిగి తేది: 04-11-2025 న ఉదయం 10.00 గంటలకు చిన్నబోనాల లోని గురుకుల పాఠశాలలో జిల్లా కోఆర్డినేటర్ జే.జే తెరిస్సా గారు తెలిపారు. నిర్వహించబడతాయి అనిజిల్లా కోఆర్డినేటర్ జే.జే తెరిస్సా తెలిపారు.

# నవంబర్ 4న జాబ్ మేళా నిర్వహణ

**-జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , అక్టోబర్ -31:** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు మెడ్ ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 4న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ కంపెనీలో 40 ఫార్మాసిస్టు , 50 ఫార్మాసిస్టు ఏఐడి , 100 జూనియర్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్, 20 సిఎస్ఏ, 1 డెలివరి బాయ్, 1 సెక్యూరిటీ గార్డు, 1 హౌస్ మేయిడ్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిస్టు, ఉద్యోగాలకు బి ఫార్మసీ తో పాటు పిసిఐ, ఫార్మాసిస్టు ఏఐడి, జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్, డెలివరి బాయ్, సెక్యూరిటీ గార్డు, హౌస్ మేయిడ్ పోస్ట్ లకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ,డిగ్రీ విద్య అర్హతలు కలిగిన వారు అర్హులు ఆసక్తి ఉన్నవారు నవంబర్ 4న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 4 నుంచి 5 రోజుల పాటు ధాన్యం కోతలు చేయవద్దు

**- జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , అక్టోబర్ 31:** వాతావరణ శాఖ సూచనల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు వరి కోతలు చేయవద్దని జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇదివరకే వరి కోసిన రైతులు వడ్ల మీద టార్పాలిన్ కవర్లు కప్పుకొని సం రక్షించుకోవాలని, వడ్లు తడిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అన్నారు. అధిక వర్షాల తర్వాత వరి పంటను కాపాడుకునేందుకు పొలం వద్ద గండ్లు పెట్టి నీరు తీసి వేయాలని, పడిపోయిన వారి మొదళ్లలను లేపి పడుకోకుండా కట్టలు కట్టుకోవాలని, వరి గింజలు బాగా ఆరిన తర్వాత కోయాలని, హడావిడిగా కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్ళవద్దని, తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేయరని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 5 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, పంట నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంట కోతలను రైతులు 3 రోజులు వాయిదా వేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కోనరావుపేటలో రన్ ఫర్ యూనిటీ




**కొనరావుపేటబీ అక్టోబర్.31(ప్రజా జ్యోతి):** భారతదేశ ఉక్కు మనిషి, తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం ఏక్తా దివాస్ సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో కోనరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ 2 పరుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పరుగును సీఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. దేశ ఐక్యత, సమగ్రతను చాటి చెప్పే ఈ 2 కిలోమీటర్ల పరుగులో విద్యార్థులు, యువకులు, పోలీసులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...భారత ఐక్యతా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి భావం పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి చేసిన కృషిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుడు సర్దార్ పటేల్ అని ఆయన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**వీర్నపల్లి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** వీర్నపల్లి మండల కేంద్రంలో



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో 14 బ్యాంకులు జాతీయం చేసి ఆర్థిక ప్రగతికి దోహదం చేశారు .బడుగు బలహీన వర్గాల వారికి దారిద్ర రేఖకు దిగువనున్న వారిని ఎన్నో ఆర్థిక ప్రయోజనాలు కల్పించి సోషలిజాన్ని ప్రజా ప్రభుత్వ పాలన అందించారు .ఆమె మరణం దేశానికే అంకితం అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంతోష్ ,కాంతయ్యలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు

**గోదావరిఖని , అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** తొలి ఉప ప్రధాని సర్దార్



వల్లభ్ భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని గోదావరిఖనిలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఆర్జీ1 జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీ1 జిఎం లలిత్ కుమార్ హాజరై ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.వల్లభాయ్ పటేల్ వందలాది స్వదేశీ సంస్థానాలని విలీనం చేసి ఐక్య భారతాన్ని నిర్మించారు.చిన్న భాషలు,మతాలు సంస్కృతులు ఉన్న ఈ దేశాన్ని మహా శక్తివంతమైన ఏక భారతంగా నిలిపిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని కొనియాడారు. అనంతరం సీనియర్ పివో హన్మంతరావు ఉద్యోగులచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్,ఎజియం ఐఇ ఆంజనేయులు,ఎఐటియుసి ప్రతినిధి రాజు,అధికారులు ధనలక్ష్మి భాయి,బీమా,లక్ష్మిరాజు,సాంబశివరావు,సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్,హన్మంత రావు,ఫిరోజ్ ఖాన్,శ్రీధర్ జియం పాల్గొన్నారు.

## కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**కోనరావుపేట: అక్టోబర్.31(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు భారత దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మణీయమని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా పాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చారి ఏ ఎమ్ సి డైరెక్టర్ అజీమ్ గొట్టే శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## విజిలెన్స్ లో కృత్రిమ మేథా,టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలి

### -హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్




**గోదావరిఖని , అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** అవినీతి అక్రమాలు,నేరాలను నియంత్రించే క్రమంలో విజిలెన్స్ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) ఆధారిత టాస్కోర్సు్ను ఏర్పాటు చేస్తే పారదర్శకత,ఉత్పాదకత రెండూ గణనీయంగా పెరుగుతాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ఐదో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.ఈ సందర్భంగాసజ్జనార్ మాట్లాడుతూ అవినీతి,అక్రమాలు తగ్గాలంటేవ్యవస్థల్లోమౌలికమార్పులుఅవసరామని,లోపభూయిష్ట మైన విధానాలు అక్రమాలకు దారితీస్తాయన్నారు.వ్యవస్థను పటిష్టపరచి,మంచి అలవాట్లు,పద్ధతులను అమల్లోకి తేవాలన్నారు.సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.సింగరేణితో తనకు 25 సంవత్సరాల అనుబంధం ఉందని పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు.దేశ జీడీపీ పెరుగుదలలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఎంతో ఉందన్నారు.సింగరేణి సీఎండీ సారథ్యంలో పలు వ్యాపార విస్తరణ చర్యల ద్వారా గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.మార్పు స్వీకరించడంలో వెనుకబడ్డఅనేకకంపెనీలుమూతపడ్డాయనిగుర్తుచేసారు.సింగరేణి ఉద్యోగులు సవాళ్లను స్వీకరించి,తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు.విజిలెన్స్ విభాగం ఇతర సంస్థల్లో అమలు చేస్తున్న మంచి పద్ధతులను స్వీకరించడం ద్వారావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ,కె వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు,తిరుమల రావు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న,జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్,అన్ని ఏరియాల జీఎంలు కార్పోరేట్ జీఎంలు,వివిధ విభాగాల అధిపతులు,అధికారులు పాల్గొన్నారు.


## అకాల వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**తిమ్మాపూర్ అక్టోబర్ 31( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో నష్టపోయిన పంటలను, ఐకెపి,సోసైటి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మొంతా తుఫాను మూలంగా జిల్లా వ్యాప్తంగా పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని వెంటనే రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున తిమ్మాపూర్ మండలంలో నష్టపోయిన పంటలను, ఐకెపి,సోసైటి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలవడంతో అన్నదాతలు కన్నీరు అవుతున్నారన్నారు. అన్నదాతల కళ్ళముందే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడం,నీట మునగడంతో అన్నదాతల ఆక్రందనలు మిన్న అంటుతున్నాయన్నారు. జిల్లాలో 3వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందన్నారు. పత్తి, వరి, మొక్కజొన్న, మిర్చి కూరగాయల పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయన్నారు. దీంతో జిల్లాలో కోట్లది రూపాయల నష్టం జరిగిందన్నారు. అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారమే 2వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని చెబుతున్నారంటే అది మూడింతల నష్టం పెరిగే అవకాశం ఉందన్నారు.వెంటనే రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టపోయిన వివరాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు, కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఐకెపి,సోసైటీ కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. టార్పాలిన్లు, గన్ని సంచులు, దారం, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉండే విధంగా తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులను అనేక విధాలుగా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మాతంగి శంకర్, రైతు నాయకులు చిలుకూరి బాలయ్య, మాధన శ్రీహరి, చిలుకూరి కుమార్, పైడిపల్లి ఐలయ్య, దుండె దశరథం,బొర్ర అజిత్, వేల్పుల రాజయ్య, గడ్డి రాజయ్య,చిలుకూరి బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**ధర్మారం,అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ మన దేశాన్ని 16సంవత్సరాలు నిర్విరామంగా ఏలీన మహొన్నతమైన మహనీయురాలు అని కొనియాడారు.దేశంలోని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి వారి జీవితాలను వెలుగును నింపిందన్నారు. గరీబి హటావో ఇలాంటి సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేర్కొన్నారు.దేశంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, రైల్వేలు, ఎయిర్ పోర్టులు,సీలింగ్ యాక్ట్ పెట్టి పేదలకు భూ పంపిణీ చేసిందని ఇందిరమ్మను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి,యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి,ఏఎంసీ మాజీ చైర్మన్ కొత్త నరసింహులు,పార్టీ నాయకులు ఇరుగురాల మహేష్,చొప్పదండి మల్లేశం,దేవి లావణ్య,ఎదుల్ల అంజయ్య,చొప్పదండి సతీష్,సంగెం రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వ్యాధి పరీక్షలు



**ధర్మారం, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, అక్టోబర్ 31 జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించారు.దాదాపు 60 మందికి ఉచిత షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించగా పది మందికి షుగర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు.వారికి షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు లయన్ ఇప్ప మల్లేష్, రీజియన్ సెక్రెటరీ లయన్ తల్మా కి రవీందర్ శెట్టి, వైస్ ప్రెసిడెంట్ వన్ లయన్ నాడెం శ్రీనివాస్,లయన్ కడారి కుమార్ ప్రజలు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన అక్రమ ఇసుక వేలం

**జమ్మికుంట, అక్టోబర్31 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలో



అక్రమంగా తరలిస్తున్న ఇసుక ను వేలంపాటలో 4,25,000 రూపాయలకు దక్కించుకున్నట్లు జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 600 ట్రాక్టర్ లు, 2 మినీ టిప్పర్ లు,1టిప్పర్ ల ఇసుకను జమ్మికుంట పోలీసులు పట్టుకొని తహశీల్దార్ కి అప్పగించగా, అట్టి ఇసుక కుప్పలను శుక్రవారం ఉదయం 11 గంటలకు తహశీల్దార్ కార్యాలయములో ఒకే లాటుగా వేలం వేశారు. ఈ వేలంలో 8 మంది పాల్గొనగా వేలం పాటలో వన్నారం గ్రామానికి చెందిన గుర్తురి శ్రీనివాస్ అత్యదికంగా రూ.4,25,00 పాట పాడి వేలంలో ఇసుకను దక్కించుకున్నారని తెలిపారు.

## చలో హైదరాబాద్ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ పుట్ట రవి**




**వేములవాడ, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** నవంబర్ 01వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 11 గంటలకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీవిజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాలు కులాలకు, మతాలకు అతీతంగా జస్టిస్ బిఆర్ కవాయిపై దాడిని ఖండించాలని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న కొంతమంది మతోన్మాదులపై సుమోటా కింద కేసు నమోదు చేసి శిక్షించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ దాడి యావత్తు అణగారిన వర్గాలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ ర్యాలీలో ప్రజలు, కవులు, కళాకారులు, రచయితలు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, లాయర్లు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, గుడిసె మనోజ్ కుమార్ మాదిగ, జింక ఎల్లయ్య మాదిగ, మచ్చ బుచ్చయ్య మాదిగ, జింక మల్లేశం, పండుగ శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'రన్ ఫర్ యూనిటీ'తో దేశ ఐక్యతపై ప్రజల్లో చైతన్యం

**-వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం-సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహణ**



**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూర్బా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 2 కె రన్ నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా ప్రజలకు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలనిఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు.దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్,ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతను చాటేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఐక్యత యాత్ర

**-ఉత్సాహంగా పాల్గొన్న విస్డం హైస్కూల్ విద్యార్థులు**



**చిగురుమామిడి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** దేశ ఐక్యతను చాటేఅందుకే,యువతను ఉత్తేజపరిచేందుకే పోలీసుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని ఐక్యత యాత్ర(రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ తెలిపారు.చిగురుమామిడి ఎస్ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందం ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. విస్డం హైస్కూల్ కు చెందిన దాదాపు 350మంది విద్యార్థులు ఐక్యత జాతీయ ఏకత అనే సందేశాలతో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.జాతీయ భద్రత,చట్ట సూక్షణ,ప్రజా అవగాహన ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలతో విశేష స్పందనను రేకెత్తించిందన్నారు. జాతీయ సమైక్యతకు పటేల్ చేసిన కృషి మరువలేనిదని పలువురు గుర్తు చేశారు.

## రన్ ఫర్ యూనిటీ నిర్వహించిన ధర్మారం పోలీసులు



**ధర్మారం,అక్టోబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలోరన్ఫర్యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.భారత స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్-2025 కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువకులకు 2-కే రన్నింగ్ పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువ వద్ద ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.యువకులు, పోలీసు సిబ్బంది పోటాపోటీగా రన్ ఫర్ యూనిటీలో నంది మేడారం సివిల్ కోర్టు వరకు చేరుకున్నారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన యువకులను ఎస్సై ప్రవీణ్ అభినందించారు.

# రన్ ఫర్ యూనిటీ లో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

**-విజేతలకు నగదు బహుమతి అందజేసిన రూరల్ సిఐ**



**ఇల్లందకుంట,అక్టోబర్31 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట నుండి సిరిసేడు వరకు 2కి.మీ రన్ ఫర్ యూనిటీ ని ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ ప్రారంభించారు.. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి ఇల్లందకుంట మండలంలోని యువకులు ఉత్సాహంగా పాల్గొని రెండు కిలోమీటర్ల రన్ లో బహుమతులు పొందారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వారి త్యాగాలను స్మరిస్తూ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పిలవగానే హాజరైన యువకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.. రెండు కిలోమీటర్ల రన్ లో పాల్గొన్న యువకులకు సిరిసేడు గ్రామానికి చెందిన కొక్కుల దేవేందర్ నిమ్మరసాన్ని అందించారు. ఈ రన్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నగదు బహుమతి అందించారు.

# భారీ వర్షాలకు 15ఎకరాల్లో వరి పంట నష్టపోయిన కౌలు రైతు

**- అప్పులు చేసి పంట వేశానన్న రైతు తిరుపతిరావు- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు దంపతుల విజ్ఞప్తి**





**చిగురుమామిడి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** :రెండు రోజులపాటు కురిసిన అకాల వర్షాలకు 15ఎకరాల్లో వేసిన వరి పంట పూర్తిగా నేలమట్టం అయిందని,ప్రభుత్వం సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కౌలు రైతు పేరాల తిరుపతిరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లక్షలాది రూపాయల అప్పుచేసి పెట్టుబడి పెట్టి రెండు రోజుల్లో కోత కోసి ఇంటికి రావలసిన వరి పంట నీటిలో మునిగి మొలకెత్తుతుందని దీంతో సర్వం నష్టపోయామని బాధిత కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు అధికారులు ఎవ్వరు వచ్చి నష్టపోయిన తమ పంటపై సర్వే చేయలేదని రైతు దంపతులు తెలిపారు.ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలకు తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని కంటతడి పెట్టారు.తాము మొత్తం 25ఎకరాల్లో వరి పంట వేశానని రైతు పేర్కొన్నారు. నష్టపోయిన బాధిత రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని దొబ్బల బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన వొడితల ప్రణవ్

**-కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నెరవేరుతున్న పేదింటివారి సొంతింటి కల**

**-లబ్ధిదారుల కళ్ళల్లో వెల్లివిరుస్తున్న ఆనందం**



**జమ్మికుంట, అక్టోబర్31( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికిఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని భారాస పార్టీ ఇండ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన వీడ్కోలు



**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** కొమరవెల్లి దేవస్థానంలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సిరిగిరి శ్రీరాములు, శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన వాల్మీకి కృష్ణలకు వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమానికి ఈఈ రాజేష్, ఏఈవో శ్రవణ్ కుమార్ ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వంశీ మోహన్ శర్మ, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఎల్ల శివ సాయి, వేద పండితులు, ఇతర ఆలయ ఉద్యోగులు హాజరై, సిరిగిరి శ్రీరాములు, వాల్మీకి కృష్ణలకు శాలువాతో ఘన సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీఎస్ స్పెషల్ యూనిట్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వర్షాలకు నీట మునిగిన వరి పంటలు

**ప్రభుత్వం ఆదుకోవాలని సుందరగిరి రైతుల విజ్ఞప్తి**



**చిగురుమామిడి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం సర్వే చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతులువిజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కొమురయ్యకు చెందిన 5ఎకరాలు,కక్కెర్ల హనుమన్లు కు చెందిన 2ఎకరాలు,కక్కర్ల రాజయ్యకు చెందిన 3ఎకరాలు,కక్కెర్ల రాజుకు చెందిన 2ఎకరాలు,తాళ్లపల్లి వెంకన్నకు చెందిన 2ఎకరాలు,కక్కెర్ల నారాయణ కు చెందిన 2ఎకరాల వరి పొలాలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులకు ఎవరికి ఫోన్ చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇది చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సర్వే చేసి ఎకరాన 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లెలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మొంథా తుఫాన్ నష్టాన్ని అంచనా వేస్తున్నాం

**- నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం**

**- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, అక్టోబర్31 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండల పరిధిలో జూపాక గ్రామంలో ఇటీవల మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లను,పంట పొలాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.పరిస్థితిని అంచనా వేస్తున్నామని, ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా నివేదికను అందజేశామని, రైతులెవరూ అధైర్యపడవద్దని,రైతు ప్రభుత్వంగా అన్నదాతలను ఆదుకుంటామని తెలిపారు.శుక్రవారం హుజురాబాద్ మండల పరిధిలోని జూపాక-హుజురాబాద్ రోడ్ ను ఆయన పరిశీలించారు.దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చెపిస్తామని, ముఖ్యమంత్రి,మంత్రుల దృష్టికి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వివరాలను అందజేసి ఆదుకుంటామని తెలిపారు.కాగా పలువురు రైతులతో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సకాలంలో తీసుకునేలా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని,ప్రభుత్వం రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు..

# జమ్మికుంట లో జాతీయ ఐక్యత రన్

## 5 కె రన్ ను ప్రారంభించిన సీఐ రామకృష్ణ గౌడ్



**జమ్మికుంట, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పోలీసుల ఆధ్వర్యంలో 5 కె రన్ కార్యక్రమాన్ని సిఐ రామకృష్ణ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు యువత క్రీడాకారులు పోలీసు అధికారులు సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారని పేర్కొన్నారు. భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీఐ కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ గొప్పతనం అని అది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఐక్యత చైతన్య పెరుగుతుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎస్ఐలు సతీష్ నాగరాజు, పోలీస్ సిబ్బంది, యువకులు పాతకాల ప్రవీణ్, ఆకినపెల్లి ప్రవీణ్ పలువురు క్రీడాకారులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంట మండల ఉపాధ్యాయ నూతన కార్యవర్గ ఎన్నిక

**జమ్మికుంట, అక్టోబర్31( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం ధర్మారం పాఠశాలలో ఎన్నుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల అధ్యక్షులుగా మేడుదుల నాగరాజు ని, ప్రధానకార్యదర్శిగారజాక్‌పాషాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



అసోసియేట్ ప్రెసిడెంట్ గా లోకిని తిరుపతి, ఫైనాన్స్ సెక్రటరీగా కుర్ర సమ్మయ్య ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్,ప్రవీణ, మహేందర్, అంజనీ ప్రసాద్,రాజు,తేజస్విని నాయక్, ఫైనాన్స్ కమిటీ మెంబర్లుగా డింగరి రవి కిరణ్ ,రాచపల్లి స్వామి, అశోక్ కుమార్,స్వప్న,లహరి ,కార్యదర్శులు గా వంశీకృష్ణ,కుర్ర శ్రీనివాస, రాహుల్, తిరుపతి, సంధ్యారాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. జమ్మికుంట మండలంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కోరుట్ల ఎస్సై

**కోరుట్ల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** గడిచిన అక్టోబర్ నెలలో కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వృత్తిరీత్యా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోరుట్ల ఎస్ఐ ఎం.చిరంజీవి, ఊమెన్ ఏఎస్సై రాజశ్రీ, పిసి రాజ్ కిరణ్ లు జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు.




# ప్రభుత్వానికి విద్యార్థుల ఉసురు తాకుతుంది

**- ప్రతిపక్ష నాయకులపై సిట్ వేసే ప్రభుత్వం**

**- విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టకపోవడం బాధాకరం**

**- శ్రీ వర్షిత కుటుంబానికి అండగా ఉంటా- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**





**హుజురాబాద్, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో 110 మంది గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి ఆత్మహత్యలపై స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల ఉసురు తాకుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇటీవల వంగర గురుకుల బాలికల పాఠశాలలో పదవ తరగతి చదివే శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడగా ఆమె కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. శ్రీ వర్షిత చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రీ వర్షిత తల్లిదండ్రులను ఆమె ఓదార్చి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... రాష్ట్రంలో ప్రభుత్వ చేతకానితనం వల్ల గురుకులాల్లో చదివే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కానీ ప్రతిపక్షాలపై, ప్రత్యర్థులపై సిట్ వేసే ప్రభుత్వం ఆత్మహత్యకు పాల్పడిన శ్రీ వర్షిత మృతిపై సిట్ వేసి ఆమె ఆత్మహత్య పై నిజా నిజాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత చదువులో మొదటి ర్యాంకులో ఉన్నప్పుడు ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకుందో చెప్పకపోవడం దారుణమని అన్నారు. తల్లిదండ్రులకు శ్రీ వర్షిత ఫోన్ చేసిన గంటలోనే ఆత్మహత్యకు పాల్పడడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని అన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడడం ఆమె తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగిలిందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గం లోని ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఇప్పటివరకు విచారణ చేపట్టకపోవడం దారుణమని అన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారో తెలుసుకునే అవసరం ప్రభుత్వానికి లేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థి మృతి పట్ల విచారణ జరపకుండా కుటుంబానికి న్యాయం చేయకపోతే తెలంగాణ జాగృతి స్పందించి ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి పిల్లల ఆత్మహత్యల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు న్యాయం చేయాలని అన్నారు. శ్రీ వర్షిత ఆత్మహత్యపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్య తీసుకోవడంతో పాటు మృతురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, రూప్ సింగ్, పాకనాటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ ఉక్కుసంకల్పం వల్లే ఆకలికేకలు తప్పాయి

**-ముస్లీం రజాకర్ల మెడలువంచిన ధీశాలి-తెలంగాణాకు ఊపిరిలూదిన నిజమైన భారతరత్న**

**-బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శీ పల్లె సదానందం**




**పెద్దపల్లి జిల్లాప్రతినిధి అక్టోబర్31(ప్రజాజ్యోతి):** దేశప్రజల్లో ఐక్యతకోసం 560సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో సర్దార్ చూపిన చొరవ సాటిలేనిదని, భారతదేశ సార్వభౌమత్వానికి ఆయన చేపట్టిన సాహసోపేత సంస్కరణలు మహత్తరమైన ఫలితాలను చూపించాయని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, దేశం సుభిక్షంగా ఉండడానికి ఆయన చేసిన త్యాగం, కార్యదీక్ష, పట్టుదల నేటితరానిని అందించే పనిని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వంచే పట్టిందని తెలిపారు. దేశాన్ని ఒక్కటిచేయాలన్న ఆయన సంకల్పానికి విరోధులుగా మారిన ముస్లీం రజాకర్ల మెడలువంచి తెలంగాణా ప్రాంతానికి స్వేచ్ఛా వాయువులను ప్రసాధించిన ధీశాలిగా అభివర్ణించారు. దేశానికి పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన చాటిచెప్పిన స్వచ్ఛత, సుపరిపాలన తమ ప్రభుత్వానికి ఆదర్శమని సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ భూషణవేన శ్రీనివాస్ తెలిపారు. అంతకుముందు సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి కన్వీనర్ అక్కపల్లి క్రాంతికుమార్, పర్శ సమయ్య, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధరరెడ్డి, పెండ్యాల కుమార్, మొహమ్మద్ ఫహీం, మోర మనోహర్, జెట్టి రాజు, సంపత్, మంథని కృష్ణ, రేవెళ్ళి సందీప్, కుక్క వంశీక్రిష్ణ, బండ కరుణాకర్, నూనెటి వెంకటేశం, వేల్పుల లక్ష్మినారాయణ, మిట్టపల్లి వెంకటేశం, శ్రీను, లక్ష్మణ్, శంకర్, పొన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ 02 కే రన్'

**కోరుట్ల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150,వ జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుంటూ శుక్రవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రన్ ఫర్ యూనిటీ 02 కే రన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ హాజరయ్యారు. కోరుట్ల పట్టణంలోని మురళీకృష్ణ ఆలయం వద్ద నుండి 02 కే రన్ ప్రారంభమై, స్థానిక నంది చౌరస్తా వరకు కొనసాగింది. 02 కే రన్ లో సుమారు 120 మంది టీఎస్ఆర్ డబ్ల్యూఎస్ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఐక్యత పరుగు

**బుగ్గారం ,అక్టోబర్31,ప్రజాజ్యోతి :** బుగ్గారం మండలంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ఐక్యత పరుగు(3కె రన్) కార్యక్రమం ఎస్సై జి.సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఐక్యత పరుగు లో పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, క్రీడాకారులు,ప్రజా ప్రతినిధులు,మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ రన్ మండల కేంద్రంలోని ఎద్ల నాగలి కూడలి వద్ద ప్రారంభమై తెలంగాణ గ్రామీణ బ్యాంకు, బుగ్గారం బస్ స్టాండ్ మీదుగా వూరి చివరలో ఉన్న మర్రి చెట్టు వరకు కొనసాగింది.సర్దార్ పటేల్ గారు దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలని ఇ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో, యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలిపారు.




# పూర్వ డిపివో,ఎంపివో లపై చర్యలు తీసుకోండి

**నిధుల దుర్వినియోగంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్, నూతన డిపివో లకు విజ్ఞప్తి**

**బుగ్గారం ,అక్టోబర్ 31,ప్రజాజ్యోతి :** జగిత్యాల జిల్లా పూర్వ పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ పై, బుగ్గారం మండల పంచాయతీ అధికారి షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డిపెద్దనవేని రాగన్న లు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, నూతన జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ లకు పిర్యాదు చేశారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఇద్దరు అధికారులు బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత, ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లతో కుమ్మక్కై ఉద్దేశ్య పూర్వకంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదన్నారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంలో లోకాయుక్త న్యాయస్థానంనుండి వచ్చిన తీర్పును, జిల్లా కలెక్టర్ రెండు దఫాలుగా జారీ చేసిన ఉత్తర్వులను కూడా డిపివో, ఎంపివో లు బేఖాతర్ చేశారని పేర్కొన్నారు. కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయిన బుగ్గారం గ్రామ పంచాయతీ సమస్య పై ఈ ఇద్దరు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టకుండా జిల్లా కలెక్టర్ కు, లోకాయుక్త న్యాయస్థానంకు, ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం అందజేసి కేసును ప్రక్క దారి పట్టిస్తున్నారని తెలిపారు. భారీగా అవినీతికి పాల్పడి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. అవినీతికి పాల్పడి అత్యంత విలువైన వారి విధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పూర్వ డిపివో చీకోటి మదన్ మోహన్, ఎంపివో షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకొని బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై లోకాయుక్త న్యాయస్థానం ఆదేశాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రజా క్షేత్రంలో విచారణ జరిపించి బాధ్యులైన వారందరిని శిక్షించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, నూతన డిపివో రేవంత్ లను కోరారు.

# మహిళా శక్తికి ధైర్యాసాహసలకు ప్రతీక ఇందిరా గాంధీ

**-ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల టౌన్, అక్టోబర్ 31,ప్రజాజ్యోతి:** విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించి,భారతదేశాన్ని ఏకతాటిపైన నిలిపిన ధీశాలి, మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతీయ మహిళ శక్తికి ధైర్యసాహసాలకు ప్రతీక, ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, రవీందర్ రావు,ఏనుగు మల్లారెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి రాజిరెడ్డి శేఖర్ గౌడ్ ,చెట్పల్లి సుధాకర్, రామ్మోహన్ రావు కత్రోజ్ గిరి,రంగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్



**కొడిమ్యాల,అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ లత సందర్శించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం,తేమ శాతం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ నర్సింహ స్వామి,డిటిసిఎస్ విష్ణు,ఎపియం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్




**కొడిమ్యాల,అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):** మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో శుక్రవారం పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..కొండాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లగా పేకాట ఆడుతూ ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారని,వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6050 వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఉత్సాహంగా 2కే రన్

**కథలాపూర్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):** జాతీయ ఐక్యత దినోత్సవంను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కథలాపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువత, ప్రజలు, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో కలిసి 2కే రన్ నిర్వహించారు. ఈ రన్ మండల పరిధిలోని సిరికొండ బస్టాండు నుంచి కథలాపూర్ బస్టాండు వరకు ఉత్సాహంగా సాగింది. స్థానిక ఎస్ఐ నవీన్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు, యువతతో కలిసి ఎస్ఐ ర్యాలీలో పరుగెత్తి అందరిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. 2-కే రన్' జాతీయ సమైక్యతకు నిదర్శనం అన్నారు. సర్దార్ వల్లభ్భయ్ పటేల్ చేసిన కృషి ఫలితంగా జాగిర్దారు వ్యవస్థలో ఉన్న రాజ్యాలన్నీ భారతదేశంలో అంతర్భాగమయ్యాయని తెలిపారు. ప్రతీ ఒక్కరు ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని ప్రతిరోజూ యువకులు రన్నింగ్ చేయాలని, రన్నింగ్ తో శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమాజ హితానికి పోలీసులతో యువకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం 2కె రన్ పోటీలో విజేతలకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గసికంటి లత వేణు, గాంధారి శ్రీనివాస్, మారుతి, ప్రతాప్, సన్నీ, తదితరులు యువకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, పి.ఈ.టీలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**కొడిమ్యాల,అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శు క్రవారం జాతీయ సమైక్యత దినోత్సవం,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ నుఆదర్శంగాచేసుకొనినాయకత్వలక్షణాలనుపెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలోఅధ్యాపకులుభాస్కర్,జైపాల్‌రెడ్డి,ప్రమోద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్**

**మహాముత్తారం,అక్టోబర్ 31. ప్రజాజ్యోతి:**
మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు పూర్ణ చందర్ అన్నారు.శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని స్థంభంపల్లి పిపి మహాముత్తారం,మీనాజీపేట గ్రామాలలో మొంథాతుపాన్ తో నేలకు ఒరిగిన పంట పొలాలను తడిసిన పత్తి చెట్లను పరిశీలించారు.వరి పంటలు నేలకొరిగి పత్తి పూర్తిగా తడిసిపోయి నల్లగా మారే అవకాశం ఉందని దీని ద్వారా రైతులు నష్టపోయారని తెలిపారు.వ్యవసాయ అధికారులను ప్రభుత్వం వెంటనే ఆదేశించి నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతులను విస్మరిస్తే భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు డాక్టర్. రఫీ మానేటి శేఖర్ మండల ఉపాధ్యక్షులు పసుల శివ



లింగమల్ల సడువలి రావు యువ మోర్చా అధ్యక్షులు నవీన్ కోశాధికారి నితిన్, కార్యదర్శి కిషోర్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి వంశీ యువ మోర్చా ఉపాధ్యక్షులు ఉదయ్ నాయకులు బౌత్ లచ్చన్న అరుణ్ తిరుపతి ఐలయ్య సమ్మయ్య రాజబాబు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-కేజీకేస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య**

**రఘునాథపల్లి, అక్టోబర్ 31 ( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలం బానాజీ పేట గ్రామంలో.సంఘం కార్యాలయంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కుర్ర రాజు నామాల యాదగిరి అధ్యక్షతన జరిగిన. కార్యక్రమంలో పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా 3 వ మహాసభ కరపత్రంను ఆవిష్కరించారు అనంతరం .బాల్నే వెంకట మల్లయ్య వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి.,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని . ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జిల్లాలో సుమారు 2. కోట్లు పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. కాటమయ్య సేఫ్టి మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలి.



ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి.తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రేస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గైని శ్రీనివాస్, టి సి ఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, మాచర్ల యాదగిరి, బిక్షపతి పగిడిపల్లి కృష్ణ సమ్మయ్య బీసు సోమయ్య మల్కాపురం రాజు మాచర్ల వేణు శ్రీను, అశోక్, గైని రామచందర్ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



**రాయపర్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం భారత తొలి మహిళ మాజీ భారత ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్ అధ్యక్షతన నిర్వహించగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రమేష్, మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు నరసింహామూర్తి, ప్రభాకర్, రఫీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం రిజర్వాయర్ గేట్లను మూసివేయాలి

**మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**



**రాయపర్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి:**
మోంత తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురవడంతో మైలారం రిజర్వాయర్ లోకి పూర్తి నీటిమట్టానికి సమాంతరంగా నీరు చేరడంతో అధికారులు గురువారం రిజర్వాయర్ నీటిని గేట్లు ఎత్తి వేశారు. దీంతో సమీప రైతుల పొలాలన్నీ నీటితో నిండిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటిని వదలడంతో పొలాలు అన్ని మునిగిపోయాయని వెంటనే గేట్లు మూసివేయాలని ఎస్సారెస్పీ డీఈ ని కోరినా మాజీ జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్ .వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబ్యాలెన్సింగ్ రిజర్వయర్ గేట్లను లేపి నీటిని వదలడంతో కాలువ లో నీటి ప్రవాహం ఎక్కువ అవ్వడం వల్లన కోతకు వచ్చిన వరి పొలాలు నీటిలో మునగటం వల్లన రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించి ఎస్సా ఎస్ ఆర్ ఎస్ పి డి ఈ కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి గేట్లను మూసివేయావలిసిందిగా తెలిపిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , గేటు మూసి వేయడంతో నీరు తగ్గి పోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు రైతులు పాల్గొన్నారు.

## కొట్టుకొని పోయిన యువతి శ్రావ్య ఆచూకీ లభ్యం..దమ్మన్నపేట లో విషాదం

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ అక్టోబర్ 31:**
జనగామ జిల్లా జఫర్ గడ్ మండలం శంకర్ తండా సమీపంలో బైక్ పై వెళ్తున్న ప్రేమజంట వాగు ఉదృతికి కొట్టుకోనిపోయింది చెట్టు కొమ్మ సాయం తో యువకుడు శివకుమార్ బయట పడగా, యువతి శ్రావ్య ఆచూకీ దొరకలేదు ఎస్టడీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు పడవల సాయం తో రెండు రోజులు గా గాలింపు నిర్వహించి, శుక్రవారం శంకర్ తండా సమీపంలోని కుంటలో ఆమె మృత దేహాన్ని గుర్తించారు.మృతురాలు వర్ధన్నపేట మండలం దమ్మన్న పేట లో విషాద ఛాయలు అలుము కొన్నాయి.పోలీసులు పోస్ట్ మార్టం కోసం జనగామ ఏరియా ఆసుపత్రి కీ మృత దేహాన్ని తరిలించారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.